గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 29 : తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోని గోదావరి జలాలను చేర్యాల, బచ్చన్నపేట, జనగామ, దూల్మిట్ట, కొమురవెల్లి ప్రాంతాల్లోని చెరువులు నింపాలని, ఇందుకు విరుద్ధంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఊరుకోమని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణ చందర్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్, నాయకులు నరెడ్ల బాల్‌రెడ్డి, రాజనర్సు, మధుప్రసాద్, స్వామి, రాజు, శ్రీనివాస్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సకాలంలో వర్షాలు కురవక ఈ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు నిండలేదన్నారు. దీంతో రైతులు సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి ఈ ప్రాంతంలోని అన్ని గ్రామాల చెరువులు నింపిన తర్వాతే ఇతర ప్రాంతాలకు తరలించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్‌రెడ్డి, నరేందర్, ఆజీం, జావీద్, ఫిరోజ్, సిద్దిరాంరెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్మారెడ్డిని సన్మానిస్తున్న పాల ఉత్పత్తిదారులు

విజయ డెయిరీ జిల్లా చైర్మన్‌కు సన్మానం

దేవరుప్పుల, సెప్టెంబర్ 29: విజయ డెయిరీ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డిని మండల కేంద్రంలోని విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కార్యవర్గం ఆదివారం సన్మానించింది. స్థానిక పాల ఉత్పత్తిదారుల భవనంలో జరిగిన సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఆకుల మల్లయ్య, డైరెక్టర్లు బూత్కూరు అశోక్‌రెడ్డి, ఈదునూరి సోమిరెడ్డి, తీగల కొండయ్య, కొండ్రెడ్డి కృష్ణారెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. ఇదిలా ఉండగా ధర్మారెడ్డి తొలుత దేవరుప్పుల పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడి నుంచి జిల్లా చైర్మన్‌కు ఎన్నికవడం విశేషం. ఈ కార్యక్రమంలో సొసైటీ పెయిడ్ సెక్రెటరీ పబ్బు వేంకటేశ్వర్లు, నడిదె సోమిరెడ్డి, ఇద్దయ్య పాల్గొన్నారు

పిరమిడ్ ధ్యాన మెగా శాకాహార సద్భావన ర్యాలీ

జనగామ, సెప్టెంబర్ 29 (నమస్తే తెలంగాణ) : బ్రహ్మర్షి పితామహ పత్రీజీ గురువు ఆశీస్సులతో ఆదివారం పట్టణంలో పిరమిడ్ మాస్టర్లు ప్రిస్టన్ స్కూల్ గ్రౌండ్ నుంచి చౌరస్తా మీదుగా హైదరాబాద్ రోడ్డు, కుర్మవాడ, నెహ్రూపార్క్, రైల్వేస్టేషన్ చౌరస్తా, ఎన్ఎంఆర్ గార్డెన్ వరకు పిరమిడ్ ధ్యాన మెగా శాఖాహార సద్భావన ర్యాలీ నిర్వహించారు. పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షుడు వంగాల రాజేందర్, పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షుడు అమృతం వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో శాఖాహారం అమృతహారమని పేర్కొన్నారు. పిరమిడ్ శక్తి.. అద్భుత శక్తి, ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస, జీవించు జీవించనివ్వు వంటి నినాదాలతో ప్లకార్డ్స్ చేబూని పాటలు పాడుతూ సుమారు 800 మంది మాస్టర్లు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు, బాలకృష్ణ, కిషన్‌రెడ్డి, అరుణ్ జ్యోతి, హనుమంతరావు, శైలజ, ఈశ్వరయ్య, దయాసాగర్, సత్యనారాయణ, మాధవి, నాగరాణి, శ్రీనివాస్, రవీందర్, మల్లికార్జున్ పాల్గొన్నరు.

చాగల్ వద్ద హైవేపై రైతులు ఆరబోసిన మక్కలు

హైవేపై మక్కలు.. వాహనదారులకు చిక్కులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 29 : వరంగల్-హైదరాబాద్ హైవేపై మండలంలోని చాగల్ వద్ద కొందరు రైతులు మక్కలను ఆరబోశారు. దీంతో హైవేపై వెళ్తున్న వాహనదారులు మక్కలు ఆరబోసిన ప్రదేశం నుంచి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం చాగల్ వద్ద సర్వీసు రోడ్డు నుంచి వాహనదారులు వెళ్లేందుకు హైరానా పడ్డారు. గ్రామస్తులు రోడ్ క్రాస్ చేసే చోట మక్కలు ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. గతంలో హైవేపై ఇలాంటి ఉదంతాలు జరిగాయి. ఈ నేపథ్యంలో గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు స్పందించి హైవేపై రైతులు తమ పంటలను ఆరబోయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు ఈ సందర్భంగా కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996

సర్టిఫికెట్స్ పోయినవి
కట్కూరి శివరాం, S/o రామ్మూర్తి, వయస్సు: 37, వృత్తి: ప్రైవేట్ జాబ్ , R/o H.No: 1-9-458, జులైవాడ, HNK, T.S. నుబేదారికి బైక్ పై వెళుతుండగా మార్గమధ్యలో నా SSC-R.No. 068826, ఇంటర్మీడియట్ Reg. No. 4464151 ఒరిజినల్ Memo సర్టిఫికెట్స్ పోయినవి. ఎవరికైనా దొరికినయెడల వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్ర:
Call: 9959459955

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
I ADDAGATLA GNYANESHWARI W/o ADDAGATLA GNANESWAR R/o H.No. 17-2-355/1, Kareemabad, Warangal-506002., T.G. Has changed my name to ADDAGATLA GNANESWARI W/o ADDAGATLA GNANESWAR H.No. 17-2-355/1, Kareemabad, Warangal-506002., T.G.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జోరుగా షూటింగ్ బాల్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

రాష్ట్ర స్థాయి పోటీలకు పలువురు విద్యార్థులు ఎంపిక

షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన కూనూరు విద్యార్థులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 29 : మండలంలోని చాగల్లు జడ్పీ హైస్కూల్ మైదానంలో జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలు ఆదివారం నిర్వహించారు. వీటిని షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పర్యవేక్షించారు. మండ రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోగుల సారంగపాణి మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఆటల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం లభిస్తుందన్నారు. అన్నెపు కుమార్ మాట్లాడుతూ జిల్లా నుంచి వచ్చిన క్రీడాకారుల్లో 16 మంది బాలురు, 16 మంది బాలికలను ఎంపిక చేశామని వివరించారు. వీరు అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, చిల్పూర్ మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ఇనుగాల యుగేందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, దిలీప్, రాజు, అనిల్, రేణుక, అజిమ్, చందర్, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలకు కూనూరు పాఠశాల విద్యార్థులు

జఫర్‌గఢ్ : హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో మండలంలోని కూనూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 9వ తరగతి చదువుతున్న సుతారి రిషిత, డీ అక్షయ, పదో తరగతి చదువుతున్న వేముల హేమంత్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 9వ తరగతి విద్యార్థి పల్లె గౌతమి స్టాండ్‌బైగా ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ఆదివారం తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి వీరన్న, ఉపాధ్యక్షులు అయోధ్య, జిల్లా కోశాదికారి కాటం రాజిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలపారు.

జానపద నృత్య పోటీలకు వావిలాల విద్యార్థులు ఎంపిక

పాలకుర్తి : రాష్ట్ర స్థాయి జానపద నృత్య పోటీలకు మండలంలోని వావిలాల జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో విద్యాశాఖ ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నృత్య పోటీల్లో వావిలాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు ఎంఈవో పోతుగంటి నర్సయ్య తెలిపారు. వచ్చే నెలలో రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లో జరిగే పోటీలకు వీరు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి రాము మాట్లాడుతూ జానపదమంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంబంధించిన సంస్కృతి, సంప్రదాయాల కలయికను ప్రతిబింబిస్తాయని అన్నారు. విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొనుకటి రాణి, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ అభినందించారు.

జానపద నృత్య పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బతుకమ్మ పండుగకు చెరువుల వద్ద ఏర్పాట్లు

పాలకుర్తి, సెప్టెంబర్ 29: మండల కేంద్రంలో ఊర చెరువు వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేస్తున్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు చెరువు వద్ద బతుకమ్మ ఆడే స్థలాన్ని ఆదివారం పరిశీలించారు. చెరువు వద్ద చిన్న కుంటలా ఏర్పాటు చేసి అందులో నీరు నింపాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే యశిస్వినీరెడ్డి ఆదేశాలు జారీ చేశారని నాయకులు తెలిపారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన కూడళ్లలో పూల కుండీలు విద్యుత్ లైట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ పండుగ నిర్వహణకు ఏర్పాట్లును పరిశీలించిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు పెనుగొండ రమేశ్, కమ్మగాని నాగన్న, పన్నీరు వెంకన్న, ఆకుల నాగరాజు, గాదెపాక ఎల్లయ్య, జీడి నిరంజన్, జీడి సోమన్న, గజ్జి జనార్ధన్ తదితరులు పాల్గొన్నార..

జనగామలో దుర్గామాత పండుగ తేదీలు ఖరారు

వచ్చే నెల 15 నుంచి 17 వరకు వేడుకల నిర్వహణ

హాజరైన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు

జనగామ, సెప్టెంబర్ 29 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంట ప్రాంగణంలోని శ్రీవిజయదుర్గామాత పండుగను వచ్చే నెల 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించారు. ఆదివారం అమ్మవారి ప్రాంగణంలో పట్టణంలోని వివిధ సామాజిక వర్గాల పెద్దలు, పలు రాజకీయ పార్టీ నాయకులు, వ్యాపార వర్గాల పెద్దలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. పండుగ నిర్వహణ విషయమై పురోహితులు చేసిన సూచన మేరకు గతంలో అమ్మవారి గుడికి ఎదురుగా నిర్మించిన శివాలయం అక్కడి నుంచి ఆలయ ప్రాంగణంలోని వాయువ్యం దిశలో పునర్ నిర్మాణం చేపట్టేందుకు వీలుగా ఆదివారం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముందు బాల ఆలయ నిర్మాణం చేపట్టి శివాలయంలో ఉన్న స్వామి వారి విగ్రహాలను బాల ఆలయంలోకి తరలించిన తర్వాత శివాలయ నిర్మాణం చేపట్టాలని పురోహితులు సూచించారు. అమ్మవారి పండుగలను అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. దుర్గామాత ఆలయ అధ్యక్షుడు పిట్టల సత్యం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, డాక్టర్ చంద్రగిరి రాజమౌళి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, గాదెపాక రాంచందర్, మారబోయిన పాండు, బోట్ల శ్రీనివాస్, మల్లిగారి చంద్రకళ రాజు, కర్రె శ్రీనివాస్, జూకంటి శ్రీశైలం, మంత్రి సుమ శ్రీశైలం, గుర్రం భూలక్ష్మి నాగరాజు, వివిధ కుల సంఘాల పెద్దలు బాల్దె మల్లేశం, కానుగంటి శేఖర్, ఊడుగుల కిష్టయ్య, పిట్టల కుమార్, బండ యాదగిరిరెడ్డి, కీర్తి నర్సయ్య, నల్గొండ మహేందర్, పాముకుంట్ల మధుగౌడ్, కడింగుల రాంచందర్, ఉల్లెంగుల నర్సయ్య, రామగిరి శ్రవణ్, నారోజు రామేశ్వరచారి, మల్లిగారి మధు, కొణిదెల పోచయ్య, నీల యాదగిరి, మేడ శ్రీనివాస్, అరకాల ప్రభాకర్, రాపర్తి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జనగామలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

కేశిరెడ్డిపల్లిలో ప్రింటర్‌ను ఇస్తున్న పూర్వ విద్యార్థులు

రాఘవాపూర్‌లో గురువులకు సత్కారం

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జనగామ, సెప్టెంబర్ 29 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలోని ప్రిస్టన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 2005-06 బ్యాచ్‌కు చెందిన టెన్త్ విద్యార్థులు 18 ఏళ్ల అనంతరం ఇదే స్కూల్లో కలుసుకున్నారు. నాటి పాఠశాల రోజులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. నాడు చదువు చెప్పిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ బక్క ప్రవీణ్, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనరసమ్మ, ఉపాధ్యాయులు రాజారత్నం, వెంకటాచారి, నతనియల్, రాణి, సుగుణ, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని కేశిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 1995-96లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్వ విద్యార్థులు పాల్గొని నాటి తరగతి గదిలో వేసిన చిలిపి చేష్టలను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. రోజంతా సరదగా గడిపారు. ఒకరికొకరు ఆత్మీయంగా పలుకరించుకున్నారు. పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందించారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు ప్రింటర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఆలీ, రాజేశ్వరీ, పూర్వ విద్యార్థులు ఆజయ్, శేఖర్, సుధాకర్, కృష్ణమూర్తి, కవిత, రేణుక పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని రాఘవాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1995- 1996 సంవత్సరంలో ఏడో తరగతి పూర్తి చేసిన రాఘవాపూర్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, రాజయ్య, భిక్షపతి, రవీందర్, పూర్వ విద్యార్థులు కందుల మధుసూదన్, ఎం ఎలేందర్ రెడ్డి, కాసాని పెద్దులు, బత్తిని మంజుల, కే రేణుక, సీహెచ్. హేమలత, ఆర్ శంకర్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : స్టేషన్‌ఘన్‌పూర్‌లోని శ్రీవాణి గురుకుల పాఠశాలలో 1995-1996 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు చిల్పూరు మండలంలోని తన్నీరిసార్ట్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి ప్రవీణ్, రాఘవ రెడ్డి, రాజేశ్, బైరు శివరాజ్, ఉపాధ్యాయులు రంగయ్య, వీరయ్య, సంపత్, కుమారస్వామి, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం

సీపీఎం గ్రామ మహాసభల్లో నాయకులు

కేశిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న అహల్య

పోతారంలో మాట్లాడుతున్న రాపర్తి రాజు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 29 : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇర్రి అహల్య అన్నారు. ఆదివారం మండలంలోని కేశిరెడ్డిపల్లిలో బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మికుల హక్కులను హరించి వేస్తున్నదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటుతున్నా అదుపు చేయడంలో కేంద్రం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, నాయకులు గాల్‌రెడ్డి, లక్ష్మణ్, అనిల్, మధు, బలరాములు, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంను బలోపేతం చేయాలి

తరిగొప్పుల : సీపీఎం పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు రాపర్తి రాజు అన్నారు. ఆదివారం మండలంలోని పోతారంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. రాపర్తి రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారోజు రామచంద్రం, భూక్యా చందునాయక్, ఎండబట్ల కుమారస్వామి, కనకయ్య, సుంకు రాజు, బాలయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని కోమటిగూడెం, రంగరాయగూడేనికి ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగల రమేశ్ కోరారు. ఆదివారం కోమటిగూడెం, రంగరాయగూడెం గ్రామాల్లో సీపీఎం గ్రామ మహాసభలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మునిగల రమేశ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొడెపాక యాకయ్య హాజరై మాట్లాడారు. ఈ గ్రామాలకు చెందిన వివిధ వర్గాల ప్రజలు, విద్యార్థులు మండల కేంద్రానికి వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోమటిగూడెం, రంగారాయగూడెం నుంచి రఘునాథపల్లి, కంచనపల్లి మీదుగా జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. అనంతరం కోమటిగూడెం క్రార్యదర్శిగా ఈదునూరి యాకయ్య, అక్కపల్లిగూడెం కార్యదర్శులుగా యార మోహన్, అనుముల ఎల్లయ్య, మెడిద కుమార్‌ను ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మునిగల రమేశ్

మానవ మృగంపై చర్యలు తీసుకోండి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, సెప్టెంబర్ 29 (నమస్తే తెలంగాణ) : జనగామ నియోజకవర్గం కొమురవెల్లి మండలం గురువన్నపేటలో బాలికపై కామాంధుడు చేసిన అఘాయిత్యాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాధిత బాలిక తల్లితో ఆయన మాట్లాడి ధైర్యం చెప్పారు. సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్‌తో మాట్లాడి బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన మానవ మృగంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి ఒత్తిడికి లొంగకుండా కఠిన శిక్ష పడేట్లు చూడాలని పల్లా కోరారు. బాధితురాలి కుటుంబం మనోధైర్యంతో ఉండాలని కోరారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు దవాఖానను సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

పడమటికేశ్వాపూర్‌లో ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

మద్యం అమ్మితే మడతపెట్టి కొట్టుడే..

పడమటికేశ్వాపూర్‌లో మహిళల ఆందోళన

బచ్చన్నపేట, సెప్టెంబర్ 29 : ఇకపై గ్రామంలోని బెల్టు షాపుల్లో మద్యం అమ్మితే మడత పెట్టి కొట్టుడే అని మహిళలు హెచ్చరించారు. ఆదివారం మండలంలోని పడమటికేశ్వాపూర్‌లో మహిళలంతా సంఘటితమై పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బెల్టుషాపుల్లో మద్యం అమ్మొద్దని గతంలో హెచ్చరించినా నిర్వాహకులు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని విమర్శించారు. మద్యం విక్రయాలతో గ్రామంలో యువకులు, పురుషులు విచ్చలవిడిగా తాగుడుకు అలవాటుపడి కుటుంబాలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై గ్రామంలో బెల్టు షాపుల్లో మద్యం అమ్మితే ఊరుకోమని హెచ్చరించారు. సివిల్, ఎక్సైజ్ పోలీసులు కూడా సహకారం అందించాలన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 29 : మండలంలోని ఆలీంపూర్‌లో ఆదివారం ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో త్రైత సిద్ధాంత గ్రంథాలను ఇంటింటా పరిచయం చేశారు. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని వారు సూచించారు. శ్రీ కృష్ణ భగవానుడు స్వయంగా పరమాత్మ అంశమేనని, భూమి మీద జన్మించి తన సందేశాన్ని భగవద్గీత ద్వార తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, చేర్యాల, తొర్రూరు కమిటీ సభ్యులు దేవేందర్, కవిత, శంకరయ్య, శ్రీజ, సూరత్, జయమ్మ రాజేశ్వరి, భావన, యాదగిరి, మహేందర్, రమాదేవి, లింగస్వామి, ధనలక్ష్మి , లావణ్య, మధుకర్, కోటి, రామరాజు, ఉపేందర్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న శివకుమార్‌గౌడ్

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 29 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన వేముల సురేశ్ ఆనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ మృతుడి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అంత్యక్రియల కోసం చేయూతనందించారు. శివకుమార్ మాట్లాడుతూ పేదలకు ఆదుకోవడమే తన జీవిత లక్ష్యమన్నారు. గ్రామంలో పేద వర్గాలకు తాను అండగా నిలుస్తున్నానని అన్నారు. పెళ్లిళ్లకు, ఆపద సమయంలో సాయం చేస్తూ తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, శ్రీనివాస్, రమేశ్ తదిరులు ఉన్నారు.

పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

సమావేశానికి హాజరైన కార్యకర్తలు

జనగామ రూరల్, సెప్టెంబర్ 29: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పేదలకు విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలని సీపీఎం మండల కార్యదర్శి బోడ నరేందర్ కోరారు. పార్టీ మండల మహాసభలు ఆదివార